క్లుప్తంగా

నేడు నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన దీక్షలు

నల్లగొండ టూటౌన్ : టీఎస్‌పీఎస్సీలో పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని, కారకులను కఠినంగా శిక్షించాలని, మంత్రి కేటీఆర్‌ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన దీక్ష నిర్వహించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ నాయకులను కోరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, మోర్చాలు, మండల బాధ్యులు, ఇతర నాయకులు నిరసన దీక్షలో పాల్గొనాలని పేర్కొన్నారు.

బేసిక్ పేస్కేల్ అమలు చేయాలి

కనగల్ : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్లకు బేసిక్ పేస్కేల్ అమలు చేయాలని టీసీఎఆర్పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు సంతోష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎస్సీ, గురుకుల నియామకాల్లో 30 శాతం వెయిటేజీ ఇవ్వాలన్నారు. పగిడిపాటి ప్రవీణ్, గురిజ మంజుల, ఆదిమల్ల సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు బుసిరెడ్డి రాంరెడ్డి మృతి


రాంరెడ్డి(ఫైల్)

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలంలోని బుసిరెడ్డిగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుసిరెడ్డి రాంరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ఆదివారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీలింగారావు, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కంచనపల్లి రమేష్‌బాబు, ఆర్‌ఎస్‌ఎల్‌ఎన్ శర్మ, సర్పంచ్ పుల్లభట్ల ప్రవీణ్‌కుమార్, వనపర్తి నాగేశ్వరరావు, రొట్టెల రమేష్, నరేందర్‌రెడ్డి, కందుల లక్ష్మయ్య, గుర్రం వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ విజయయాత్రను జయప్రదం చేయండి


మాట్లాడుతున్న ఇటికాల కృష్ణయ్య

నల్లగొండ టూటౌన్ : విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న వీర హనుమాన్ విజయ యాత్రను జయప్రదం చేయాలని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సంచాలకులు ఇటికాల కృష్ణయ్య కోరారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భజరంగ్ దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కన్నెబోయిన వెంకట్, నరసింహ, సంపత్‌వర్మ, మామిడి సత్యనారాయణ, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి వితరణ


విరాళం అందజేస్తున్న పురుషోత్తమాచారి

చిట్యాల : గుండ్రాంపల్లిలో ఆ గ్రామ యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గ్రంథాలయానికి ఆ గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ చల్లాల పుండరికాచారి, వరకాంతం ప్రతాప్‌రెడ్డి సమకూర్చిన రూ.50 వేలను ఆదివారం గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు పుండరికాచారి సోదరుడు పురుషోత్తమాచారి అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నం నర్సింహ, బత్తుల చంద్రశేఖర్, గరిసె అంజయ్య, బత్తుల కన్నయ్య, మండలోజు శ్రీనివాస్, మల్ల అంజయ్య, సత్యానందారెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

ఉచిత ఫైబర్ స్కానింగ్ శిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ గిరిధర్‌రెడ్డి

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని శ్రీలక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆదివారం ఉచితంగా ఫైబర్ స్కానింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరానికి పట్టణంతోపాటు పలు ప్రాంతాల ప్రజలు వచ్చి స్కానింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా గ్యాస్ట్రోఎంట్రాలజిస్టు డా. బండ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఫైబర్ స్కానింగ్ ద్వారా కాలేయానికి సంబంధించిన వ్యాధులను ముందుగానే గుర్తించవచ్చన్నారు. జనరల్ ఫిజిషియన్ డా. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి నెల 3వ ఆదివారం ఆస్పత్రిలో ఫైబర్ స్కానింగ్ తీయడంతోపాటు గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు కూడా అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎండీ గంగరాజు, డైరెక్టర్ గోవర్ధన్, సుంకి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా కంపోస్టు షెడ్లు

- గ్రామాల్లో రోడ్లపైనే వేస్తున్న చెత్తాచెదారం
- అవగాహన కల్పించని అధికారులు
- వర్మీ కంపోస్ట్ తయారీపై నిర్లక్ష్యం


ఉప్పలపహాడ్‌లో నిరుపయోగంగా ఉన్న కంపోస్టు షెడ్డు


ఇనుపాములలో రోడ్డు వెంట పేరుకుపోయిన చెత్త, వ్యర్థ పదార్థాలు

కేతేపల్లి : గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపర్చడంతోపాటు, గ్రామ పంచాయతీకి అదనపు ఆదాయం సమకూర్చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతిలో భాగంగా డంపింగ్ యార్డుల్లో కంపోస్ట్ షెడ్లను నిర్మించింది. అయితే వీటి నిర్వహణ గాలికి వదిలేయడంతో రూ.లక్షల వెచ్చించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి.

నిధులు వృథా..

కేతేపల్లి మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధుల నుంచి ఒక్కో గ్రామపంచాయతీలో రూ.2.50 లక్షల వ్యయంతో కంపోస్టు షెడ్ల నిర్మాణం చేపట్టారు. దీంతోపాటు చెత్తను తరలించడానికి ప్రతి పంచాయతీకి ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. షెడ్ల నిర్మాణాలు పూర్తయినప్పటికీ అవి పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడం లేదు. ప్రారంభ దశలో వాటి నిర్వహణపై ఆసక్తి కనబర్చిన అధికార యంత్రాంగం అనంతరం వాటిని పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారాయి. పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరించే సమయంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలి. అక్కడ కంపోస్టు షెడ్డులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అరలలో తడి, పొడి చెత్తను వేరు చేయాలి. వర్మీ కంపోస్టు తయారు చేసి అమ్మగా వచ్చిన సొమ్మును గ్రామ పంచాయతీ అభివృద్ధికి వినియోగించాలి. తడి చెత్తను దాదాపు 45 రోజుల పాటు దశలవారీగా సేంద్రియ ఎరువు తయారు చేయాల్సి ఉండగా ఆచరణలో అమలు కావడం లేదు. డంపింగ్ యార్డు వద్ద ప్లాస్టిక్, అట్టలు, సీసాలు వంటివి వేరు చేయడం లేదు. ప్రజలకు కూడా తడి, పొడి చెత్త వేరు చేయడంపై అధికారులు సరైన అవగాహన కల్పించడం లేదు.

అధికారుల పర్యవేక్షణ లోపం

మండలంలోని పలు గ్రామాల్లో చెత్త డంపింగ్ యార్డులకు తరలించడం లేదు. గ్రామాల్లోని రోడ్ల వెంట చెత్త దర్శనమిస్తోంది. చెత్త నుంచి దుర్వాసన రావడంతో ప్రజల ఫిర్యాదుల మేరకు ఆ చెత్తను వారం రోజులకు ఒకసారి తీసుకెళ్లి గ్రామ శివారులో పడేస్తున్నారు. అధికార యంత్రాంగం పర్యవేక్షణ లోపం కారణంగానే గ్రామాల్లో చెత్త డంపింగ్ యార్డులకు తరలించడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి డంపింగ్ యార్డుల నిర్వహణ పూర్తిస్థాయిలో చేపట్టి గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సేంద్రియ ఎరువుల తయారీపై ఆదేశాలు జారీ చేస్తాం



తడి, పొడి చెత్తను రోజువారీగా డంపింగ్ యార్డుకు తరలించేందుకు చొరవ తీసుకుంటున్నాం. ప్రజల్లో అవగాహన లేకపోవడంతో తడి, పొడి చెత్తను వేరు చేయకుండా ట్రాక్టర్‌లో వేయడంతో కొంత సమస్య ఏర్పడుతోంది. షెడ్ల వద్ద తడి, పొడి చెత్తను వేరు చేయడం, సేంద్రియ ఎరువుల తయారీపై సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం.

–రమేష్ దీన్‌దయాళ్, ఎంపీడీఓ, కేతేపల్లి

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న చాడ సురేష్‌రెడ్డి

మునుగోడు : ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ క్షేత్రస్థాయిలో బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని అసెంబ్లీ పాలక్ మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, అసెంబ్లీ ప్రవారి మర్రిపల్లి అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మునుగోడు అసెంబ్లీ క్యాంపు కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అధ్యక్షతన అసెంబ్లీ బూత్ స్వశక్తికరణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26 వరకు శక్తి కేంద్రాల నియామకం, 30లోపు బూత్ కమిటీలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్రెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, దూసూరు వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి దర్శనం వేణుకుమార్, కోమటి వీరేశం, గోపినాథ్, శివాజీ, వెంకటేష్, మధుసూదన్‌రెడ్డి, యాదయ్య, వెంకన్న, యాదగిరి, జగన్నాథం, సుధాకర్‌రెడ్డి, భాస్కర్, అశోక్‌గౌడ్, రాజుగౌడ్, శ్రీను నాయక్, భాస్కర్, యాదయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న చేనేత సెల్ నాయకులు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న మెగా టెక్స్‌టైల్స్ పార్కుతో రైతులకు, చేనేత కార్మికులకు, యువతకు 3 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు బీజేపీ చేనేత సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మిర్యాల వెంకటేశం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మెగా టెక్స్‌టైల్స్ పార్కు ప్రకటించిన సందర్భంగా బీజేపీ చేనేత సెల్ ఆధ్వర్యంలో ఆదివారం చర్లపల్లిలో ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్స్‌టైల్ పరిశ్రమ కోసం తెలంగాణలో 18 క్లస్టర్లకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.90 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు వీరెల్లి చంద్రశేఖర్, పార్టీ చేనేత సెల్ పట్టణ కన్వీనర్ కటకం శ్రీధర్, తిరందాసు సంతోష్, కనకయ్య, రాపోలు విద్యాసాగర్, భాస్కర్, రాజు, నరేష్, అనిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి


నల్లగొండలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


చిట్యాల : మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు మల్లు స్వరాజ్యం మృతి సీపీఎం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో భూమి.. భుక్తి.. వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఉద్యమంలో ఆమె కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతమ్‌రెడ్డి, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, లక్ష్మీనారాయణ, ప్రభావతి, సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, సత్తయ్య, పద్మ, యాదగిరి, నగేష్, అరుణకుమారి, అశోక్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మల్లు స్వరాజ్యం వర్ధంతిని ఆదివారం నకిరేకల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు ప్రకాష్‌రావు, సాకుంట్ల నర్సింహ, నాగమణి, శశికళ, లక్ష్మి, వంటిపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మొదటి వర్ధంతిని ఆదివారం కేతేపల్లిలో సీపీఎం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్మారక భవనంలో ఆమె చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, నాయకులు ఏళ్ల అశోక్‌రెడ్డి, కోట లింగయ్య, వి.సొడయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం వర్ధంతిని చిట్యాలలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్రపటానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి అర్రూరి శ్రీను, నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, బూరుగు కృష్ణవేణి, కందుల అనిత, అక్కనపల్లి నాగయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వరాజ్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, కొప్పు శ్రవణ్‌కుమార్, నన్నేసాబ్, దండు రవి, సైదులు, అర్థం శ్రీను, బోయపల్లి శ్రీనివాస్‌లు ఉన్నారు.

మర్రిగూడ : మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆమె చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సీఐటీయూ నాయకులు ఎడ్ల అంజయ్య, లపంగి మునలయ్య తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, సిరుపంగి రాములు, బాల్‌రెడ్డి, గట్టయ్య, లింగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీపై కాంగ్రెస్ నిరసనలు


నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కట్టంగూర్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


శాలిగౌరారం : దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని అడ్డుకుంటున్న పోలీసులు


చండూరు మండల కేంద్రంలో..

నకిరేకల్ : టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీకి నిరసనగా టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు నకిరేకల్‌లో దైద రవీందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు బోళ్ల వెంకట్‌రెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, కే.శ్రీనివాస్, ముద్దం విజయ్, యూసఫ్, దేవిక, ధనమ్మ, చనగాని రాజశేఖర్, సతీష్, నర్సింగ్ మహేష్, నల్గొండ సాయి మహేష్, భాస్కర్, సైదులు, పశుపతి, జ్యోతిబసు, శ్రవణ్, మధు పంది సతీష్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మల దహనం

పరీక్ష పేపర్ల లీకేజీకి నిరసనగా నకిరేకల్‌లో టీ పీసీసీ ప్రధాన కారద్యర్శి కొండేటి మల్లయ్య అనుచరులు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసా కరుణాకర్‌రెడ్డి, లింగాల వెంకన్న, గుండ జలంధర్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

చండూరు : పేపర్ లీకేజీ ఘటనలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఘటనకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు చండూరులో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నెర్లకంటి రవికుమార్, వడ్డెపల్లి భాస్కర్, బొమ్మకంటి శేఖర్, నంత నర్సింహ, దేవా, అశోక్, శంకర్, కర్నాటి శ్రీను, రాపోలు వెంకటేశం, రాజు, గండూరి నర్సింహ, సర్వేశం, ఇడికూడ నరేందర్, గంటికంపు అశోక్ తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కట్టంగూర్‌లో సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు ముక్కాముల శేఖర్‌యాదవ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చెవుగోని సాయిలు, గౌర నర్సింహ, మల్లెబోయిన యాదగిరి, గట్టిగొర్ల సత్తయ్య, బొడ్డుపల్లి సైదులు, కక్కిరేణి సైదులు, బొజ్జ శ్రీను, చెరుకు యాదగిరి, గిరి, శ్రీనివాస్, మేడి విజయ్ ఉన్నారు.

శాలిగౌరారం : టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ల లీకేజీని నిరసిస్తూ టీ పీసీసీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఆదివారం చేపట్టిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పోలీసుల చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాధారంకలాన్ ఎంపీటీసీ నోముల జనార్దన్, మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, తీర్పారి మల్లయ్య, బండమీది రమేశ్, గూని వెంకటయ్య, పెరుమాండ్ల నరేశ్, నక్క మల్లేష్, మొగుళ్ళ శ్రీను, విజయ్‌కుమార్, దానయ్య, మహేశ్, సోమయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట


ఇస్త్రీ పెట్టెలు అందజేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టూటౌన్ : రజకుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెట్టపీట వేస్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణానికి చెందిన 250 మంది రజక మహిళలకు ఎమ్మెల్యే ఇస్త్రీ పెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక మహిళలు ఉపాధి పొందేందుకు ఇస్త్రీ పెట్టెలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకానలు అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ, రజక సంఘం నాయకులు పగిళ్ల సైదులు, చెన్నయ్య, రాజు, సతీష్, రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


ఆయుష్మాన్ భారత్ కార్డుల అందజేత

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఈకేవైసీ చేసిన ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు బీజేపీ సీనియర్ నాయకుడు పొట్లపల్లి సుభాష్‌గౌడ్ ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షుడు ధనుంజయ్య, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, మురళి, సత్తయ్య, సత్తిరెడ్డి, శ్రీను, తిరుమలేష్, నర్సింహ, నరేష్, లింగారెడ్డి, సందీప్, హరీశ్‌రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలి

నల్లగొండ టౌన్ : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా మార్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్, నూనె రామస్వామి, వెంకటేశ్వర్లు, యాదయ్య, లెనిన్, బుచ్చయ్య, విష్ణు, సైదులు, అశోక్ , రమేష్, సాయి, వేణు, నగేష్, రవి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవం


ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు

మునుగోడు : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ, బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు గ్రామ నడిబొడ్డున బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు డప్పుచప్పుళ్లతో బోనాలను ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయం వద్దకు తీసుకెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ సంతోష్‌సైదులు, వైస్ ఎంపీపీ అనంత వీణలింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద భక్తుల సందడి

కనగల్ : భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బుగ్గ లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

మర్రిగూడ : మండలంలోని అజ్జిలాపురం గ్రామంలో శ్రీ బుగ్గ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం పూల రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం మౌనిక హరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దండెట్కర్ అనసూయఅంజయ్య, ఆలయ మాజీ చైర్మన్ రామిడి వెంకటరమణరెడ్డి, మాజీ సర్పంచ్ లాలునాయక్, రామిడి సుజాత సత్తిరెడ్డి, పల్లె యాదగిరి, రామిడి మైపాల్‌రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్, కాపర్తి అంజయ్య, ఉప్పునూతల మల్లేష్, మెగావత్ ధర్మానాయక్, మాదగోని వెంకటేష్, పుల్లయ్య, నర్సిరెడ్డి, సాయిరెడ్డి, వెంకటబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : అనారోగ్య సమస్యలతో వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన 18 మందికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 6,38,500 విలువ గల చెక్కులను ఆదివారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి యావత్ దేశ ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు.

ఆదర్శ రైతు మృతికి సంతాపం

తిప్పర్తి మండలం బుసిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్, ఆదర్శ రైతు బుసిరెడ్డి రాంరెడ్డి ఆదివారం మృతిచెందడంతో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంతాపం తెలియజేశారు. రాంరెడ్డి ఆదర్శ రైతుగా రైతుల సంక్షేమానికి నిరంతర కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు.

కోలాటం బృందానికి ఎమ్మెల్యే వితరణ

కట్టంగూర్ : మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోలాట బృందానికి కోలాట సామాగ్రి కోసం రూ.20 వేలను ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కట్‌పల్లిలోని తన ఇంటి వద్ద అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలాట బృదం సభ్యులు, స్థానిక బీఆర్‌ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.


కోలాటం బృందం సభ్యులతో ఎమ్మెల్యే చిరుమర్తి

నూతన కమిటీ ఎన్నిక

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో ఆదివారం ఆలయ ప్రతిష్టాపన కర్త అయ్యప్ప గురుస్వామి వెంకటేశ్‌శర్మ, ఆలయ చైర్మన్ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోగుల నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా పొట్టబత్తుల కృష్ణమూర్తి, గౌరవ సలహాదారులుగా కొండూరు ఆంజనేయులు, ఎర్కల సత్తయ్య, గాదగోని వెంకన్న, పొట్టబత్తుల సత్యనారాయణ, ఇల్లెందుల గోపినాథ్, ఉపాధ్యక్షులుగా కొల్లు వీరేశం, ఎరుకల శ్రీను, మండల వెంకన్న, సహాయ కార్యదర్శిగా మన్నెం ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా ఆకుల సోమేశ్వర్, బొడ్డుపల్లి సైదులు, రమేష్, పద్మ, సంధ్య, నాగేశ్వరిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సత్యనారాయణశర్మ, పూల గురుస్వామి, గుడిపాటి శివప్రసాద్, కడారి మల్లికార్జున్, గద్దపాటి దానయ్య తదితరులున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అభినందించారు. ఆలయ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని దోమలపల్లికి చెందిన పొట్టపంగి కిరణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబాన్ని ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ ఆదివారం పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు, నగేష్, అంజయ్య, సైదులు, చారి, వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : మండల పరిధిలోని జంగయ్యగూడెం గ్రామానికి నల్లబోతు లింగయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం రూ.10 వేల నగదును ఎంపీపీ కరీంపాష, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్ ద్వారా అందజేశారు. వారి వెంట స్థానిక సర్పంచ్ కన్నెబోయిన సతీష్, ఎంపీటీసీ నామ కౌసల్యానాగేష్, నల్లబోతు శంకర్, నూనె సైదులు, రామలింగయ్య, నల్లబోతు రాములు, దుర్గయ్య, వెంకటయ్య ఉన్నారు.

పిల్లి రామరాజు ఆర్థికసాయం

నల్లబోతు లింగయ్య కుటుంబాన్ని ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు ఆదివారం పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ఎస్ఎస్ యాదవ్, వెంకటేశం, శ్రీనివాస్, సైదులు, శివకృష్ణ, దశరథ, దుర్గయ్య, పాపయ్య, సుధాకర్, జానయ్య, యుగేందర్, శంకర్, లింగస్వామి, హరీశ్, మధు, నాగరాజు, లక్ష్మణ్, అశోక్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మంగళపల్లిలో..

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామంలో పిల్లల లలిత మృతి చెందడంతో ఆదివారం ఆమె మృతదేహన్ని బీఆర్‌ఎస్ జిల్లా నేత బచ్చుపల్లి గంగాధర్‌రావు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేలు సహాయం అందజేశారు.

టీడీపీ పాలనలో బలహీనవర్గాల అభివృద్ధి

నల్లగొండ రూరల్ : టీడీపీ పాలనలోనే బలహీనవర్గాల అభివృద్ధి జరిగిందని నల్లగొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎల్‌వీ యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో ఇంటింటి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి పూర్వవైభవం తెస్తామని, ఇతర పార్టీకి వెళ్లిన టీడీపీ క్యాడర్ తిరిగి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె. విజయ్‌కుమార్, గుండు వెంకటేశ్వర్లు, రఫిక్, పరమేష్, పాలడుగు నాగరాజు, కొండేటి దయాకర్, తిరుపతయ్య, జనార్దన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.